# పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్‌ఎస్‌లోకి

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పెద్దపల్లి రూరల్ : బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 3: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులవుతున్న వారంతా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దకల్వలకు చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులంతా మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేశారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దకల్వలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్ల అంజయ్య యాదవ్, చింతల సంతోష్, నర్ల బాపు, నర్ల శ్రీనివాస్, నర్ల కుమారస్వామి, నర్ల రవి, చింతల రవి, చింతల అజయ్, మనోజ్, సారయ్య, స్వామి, కుమార్, మల్లేశ్, రాకేశ్, శ్రీనివాస్, శ్రీకాంత్, జాఫర్, జమాల్, బ్రహ్మం, రాజేశం, నాగభూషణం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మర్కులక్ష్మణ్, పెద్దపల్లి సింగిల్‌విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, ఎంపీటీసీ జక్కుల రుక్మమ్మ,లక్ష్మీనారాయణ, మార్కెట్ డైరెక్టర్ సలేంద్ర రాములుయాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్ యాదవ్, నాయకులు నర్ల పోల్‌రాజ్‌యాదవ్, పర్శ శంకర్, భయ్య కొమురయ్య యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్లు**

మండలంలోని 30 పంచాయతీలు ఉండగా ప్రస్తుతం 28 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. క్రీడా ప్రాంగణాలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్ల ప్రభుత్వం పంపించగా వాటిని క్రీడా ప్రాంగణాల బాధ్యులకు అందజేయనున్నట్లు పెద్దపల్లి ఎంపీడీవో తెలిపారు.

**అవయవదానానికి ముందుకు రావాలి**

పెద్దపల్లి, అక్టోబర్ 3: అవయవ దానానికి ప్రజలు ముందుకు రావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లిలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో సదాశయ ఫౌండేషన్ సంస్థ 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానం చేసిన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సత్కరించారు. సదాశయ ఫౌండేషన్ సేవలను అవగాహన కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిని కలిగిస్తున్నాయని కొనియాడారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టీ శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి తదితరులు ఫౌండేషన్ చేస్తున్న సేవలు, జాతీయ, రాష్ట్ర స్థాయిలో సదాశయకు వచ్చిన అవార్డులు, ప్రశంసా పత్రాలపై వివరించారు. 108 మంది అవయవ దాతల కుటుంబాలు చేసిన త్యాగాలను కొనియాడారు. అవయవ దాతలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైద్యులు సందీప్, డీ వెంకటస్వామి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ సానా రామకృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడు, ఎన్ రమేశ్, సలహాదారులు డాక్టర్ భీష్మాచారి, రమణారావు పాల్గొన్నారు.



అంతర్గాం : ఎమ్మెల్యే కోరుకంటి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలు

# సీఎం కేసీఆర్ నాయకత్వంపై పూర్తి విశ్వాసం

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక
- సంఘ భవనాల నిర్మాణానికి భూమిపూజ



గోదావరిఖని : పాడె మోస్తున్న ఎమ్మెల్యే చందర్

అంతర్గాం, అక్టోబర్ 3: సీఎం కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. అంతర్గాం టీటీఎస్‌లో విభాగం అధ్యక్షురాలు దండుగుల సంధ్యారాణి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా మారాయన్నారు. మంత్రి కేటీఆర్ రామగుండంపై ప్రత్యేక దత్తత ప్రకటన సంతోషకమన్నారు. ప్రజలంతా ఆశీర్వదించి పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, నూక రాజు, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్, కుర్ర కృష్ణవేణి, శ్రీనివాస్, గోలివాడ సమ్మక్క, సారలమ్మ జాతర చైర్మన్ శంకర్ రెడ్డి, చరణ్ ఉన్నారు.

**మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ**

జ్యోతినగర్, అక్టోబర్ 3: 20వ డివిజన్‌లో రూ. 10లక్షలతో మహిళా భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను మహిళలు సన్మానించారు. ఇక్కడ మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, డివిజన్ కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

**పద్మశాలీ సంఘం భవనానికి..**

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 3: నగరంలోని 14వ డివిజన్‌లో రూ. 10లక్షల వ్యయంతో చేపట్టనున్న పద్మశాలీ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భూమిపూజ చేశారు. ఇక్కడ రామగుండం నగరపాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్ నీల పద్మగణేశ్, ఉన్నారు.

**పాడెమోసిన చందర్**

గోదావరిఖని, అక్టోబర్ 3: గోదావరిఖనిలోని రాజీవ్ నగర్‌కు చెందిన అభిలాష్ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే చందర్ పరామర్శించారు. అభిలాష్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# గ్రామదర్శినిని విజయవంతం చేయాలి

సుల్తానాబాద్ రూరల్,అక్టోబర్3: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిర్వహించనున్న గ్రామదర్శిని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు కోరారు. మండలంలోని చిన్నకల్వల, చిన్నబొంకూర్, మియ్యాపూర్‌లో మంగళవారం ఎంపీటీసీతో పాటు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు పర్యటించారు. బుధవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామదర్శిని పర్యటనకు తరలిరావాలని బీఆర్‌ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఉదయం 7గంటలకు చిన్నకల్వల నుంచి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గ్రామదర్శిని కార్యక్రమం ప్రారంభిస్తారని వివరించారు. చిన్నకల్వల, చిన్నబొంకూర్, మియ్యాపూర్, సుద్దాలలో నిర్వహించే కార్యక్రమానికి బీఆర్‌ఎస్ నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరా రు. ఉదయం 11 గంటలకు మండలంలోని మహిళా ప్రతినిధులతో సుల్తానాబాద్ ఎస్‌ఆర్ గార్డెన్‌లో సమావేశం ఉంటుందని వివరించారు. వారి వెంట బీఆర్‌ఎస్ యువజన మండలాధ్య క్షుడు గుడుగుల సతీశ్, నాయకులు ఆకుల రాజయ్య, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు

ధర్మారం, అక్టోబర్ 3:ధర్మారం ఆదర్శ పాఠశాలలోని ఇంటర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ మన్నె దీన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ క్రీడా పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర అథ్లెటిక్ జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎం శ్రావ్య, బీప్రదీప్తి పతకాలు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ మన్నె దీన, సీనియర్ పీజీటీపీ రాజేశం, ఉపాధ్యాయులు అభినందించారు.

# భవనంపై నుంచి పడి వలస కూలీ మృతి

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 3: సప్తగిరికాలనీలో సిమ్స్ వైద్య కళాశాల సిబ్బంది క్వార్టర్‌లో భవన నిర్మాణం పనులు నిర్వహిస్తుండగా ఏడో అంతస్తు నుంచి కిందపడి మంగళవారం మధ్య ప్రదేశ్ కు చెందిన రామ్‌మిలాన్ యాదవ్(37) అనే కూలి మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వైద్య కళాశాలలో భవన నిర్మాణ పనులను ఓ ప్రవేటు కంపెనీ కాంట్రాక్టర్ పనులు చేపడుతున్న క్రమంలో మధ్యప్రదేశ్‌లోని రూపాపండు కంటి గ్రామానికి చెందిన రామ్‌మిలాన్ యాదవ్ పనిచేస్తున్నాడు. ఏడో అంతస్తులో పనులు చేస్తుండగా బాక్స్‌తో సహ కిందపడ్డాడు. దీంతో తల, గదవపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ చనిపోయాడు. వర్క్ ఇన్‌చార్జి బర్ల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సీఐ ప్రమోద్‌రావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ సమ్మయ్య కేసు నమోదు చేశారు.

**రక్షణ చర్యల లోపంతోనే ..**

నిర్మాణ పనుల్లో రక్షణ చర్యలు లేకపోవడంతో ఈ ఘోర ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. నడుము బెల్ట్ కలిగి ఉంటే ఈ ప్రమాదంలో వలస కూలీ మృత్యువాద పడేవాడు కాదన్నారు. మృతిపై ఆర్‌అండ్‌బీ అధికారులు, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని లేబర్ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్‌పై కేసులు నమోదు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో ఇక్కడే ఇద్దరు మృత్యువాత పడినప్పటికి రక్షణ చర్యలు లేకపోవడం దారుణమన్నారు. మృతుని కుటుంబానికి రూ. 20లక్షల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడు బతుకమ్మ చీరెల పంపిణీ

ధర్మారం,అక్టోబర్3: మండలంలోని రచ్చపల్లిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ బతుకమ్మ చీరెల పంపిణీని ప్రారంభిస్తారని ఎంపీడీవో భీమ జయశీల ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో చీరెల పంపిణీ ఉంటుందని వివరించారు.

## కేటీఆర్ పర్యటనకు తరలిన బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మారం, అక్టోబర్3: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా మంగళవారం ధర్మారం మండలం నుంచి ధర్మపురి నియోజకవర్గ కేంద్రానికి బీఆర్‌ఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాం రెడ్డి,నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పూస్కూరు జితేందర్ రావు, మిట్ట తిరుపతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టీ నాయకు లు, అనుబంధ విభాగాల బాధ్యులు ఉన్నారు.

## ఆర్బీఎస్ అధ్యక్షుడికి సన్మానం

కమాన్‌పూర్, అక్టోబర్ 3: రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గడప కృష్ణమూర్తిని బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం కమాన్‌పూర్‌లో సన్మానించారు. కాగా కృష్ణమూర్తిని ఇటీవల మండల రైతుబంధు సమితి అధ్యక్షుడిగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు నియమించిన సంగతి తెలిసిందే. కమాన్‌పూర్ పెద్ద చెరువు మత్స్యకార సొసైటీ అధ్యక్షునిగా సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధు అధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పుప్పాల మల్లేశ్, కో-ఆప్షన్ ఇంతియాజ్, బీఆర్‌ఎస్ నాయకులు, దళిత రత్న దేవి లక్ష్మీ నర్సయ్య, బోయిన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించే చందర్‌ను విమర్శిస్తే ఊరుకోం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మహిళా కార్పొరేటర్లు

గోదావరిఖని, అక్టోబర్ 3: మహిళలను గౌరవించే ఎమ్మెల్యే చందర్‌ను విమర్శిస్తే బీఆర్‌ఎస్ మహిళా కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు హెచ్చరించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేలను విమర్శించడం కందుల సంధ్యారాణికి ఆనవాయితీ అని, గతంలోనూ ఎమ్మెల్యేగా ఉన్న సోమారపు సత్యనారాయణ తన గాలిగోటికి సరిపోదని అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సంధ్యారాణిని జడ్పీటీసీగా గెలిపించేందుకు తాము 18 గంటలు పని చేశామని, ఆమె తరఫున ప్రచారం చేశామని వివరించారు. కందుల సంధ్యారాణిని జడ్పీ చైర్‌పర్సన్ చేస్తామని మంత్రి కేటీఆర్ స్వయంగా చెప్పినా ఖాతరు చేయలేదన్నారు. పదవీకాంక్షతోనే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. విజయమ్మ ఫౌండేషన్ ద్వారా మహిళలు, యువతులకు స్వయం ఉపాధి శిక్షణ ఇవ్వడమే గాక పోలీసు ఉద్యోగాలు, వివిధ పోటీ పరీక్షలకు శిక్షణతో పాటు మెటీరియల్ కూడా ఉచితంగా అందజేశారన్నారు. ఆయన ప్రోత్సాహంతోనే మహిళలు కార్పొరేటర్లుగా గెలిచారన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు జనగామ కవిత, కృష్ణవేణి, మౌనిక, కల్వల శిరీష, జంగపల్లి సరోజన, గాదం విజయ, అంజలీదేవి, కో-ఆప్షన్ సభ్యులు తానిపర్తి విజయలక్ష్మి, తస్నీం భాను, నాయకురాళ్లు కళావతి, సంధ్యారెడ్డి, లక్ష్మి, రమ్య తదితరులున్నారు.

## ప్రముఖ తెలుగు సాహితీవేత్త గజానన్ తామన్ మృతి

మంథని, అక్టోబర్ 3: వివిధ భాషల్లో నిష్ణాతులైన ఆచార్యులు, పండితులు, కవి రచయిత గజానన్ తామన్(86) సోమవారం రాత్రి మృతి చెందారు. మంథనికి చెందిన గజానన్ తామన్ మహారాష్ట్రలోని నాందేడ్‌లోని పీపుల్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్‌గా పని చేశారు. ఉద్యోగ విరమణ పొందిన తరువాత కుటుంబంతో సహ స్వగ్రామమైన మంథనిలో ఉంటున్నారు. గజానన్‌తామన్ మృతి వార్త తెలుసుకున్న పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ప్రజా ఆశీర్వాద పాదయాత్ర నుంచి మంథనికి వచ్చిన ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. స్థానిక గోదావరి తీరంలో గజానన్ తామన్ అంత్యక్రియలు నిర్వహించారు.